


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 22 | కర్నూలు | శనివారం 28 - 02 - 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది: నారా లోకేశ్

8 గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు, నాయకులను వదిలిపెట్టేది లేదన్న లోకేశ్

8 తిరుమల లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ

8 సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్

8 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని ప్రశంస

ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన 'ఐడియాస్ ఆఫ్ ఇండియా - 2026' సదస్సులో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పేర్లతో తాను నిర్వహిస్తున్న




'రెడ్ బుక్'లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఉందో లేదో త్వరలోనే తెలుస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను, సాధారణ ప్రజలను అక్రమ కేసులతో తీవ్రంగా వేధించారని లోకేశ్ ఆరోపించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, వారిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులు, చిత్రహింసలకు గురిచేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అయితే, ఈ జాబితాలో జగన్ పేరు ఉందా లేదా అనే విషయంపై ఉత్కంఠ రేపుతూ, ఆ విషయం త్వరలోనే తేలుతుందని వ్యాఖ్యానించారు.

## ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంతకమే: జగన్



చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలని జగన్ ఆరోపణ

శ్రీకాకుళం, రాజమండ్రి ఘటనలతో డజనుకు పైగా మృతి చెందారని వెల్లడి

గత 14 నెలల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన

ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు చేపట్టాలని డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని, చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాగే నీరు, పాలు కూడా ప్రజల పాలిట ప్రాణాంతకంగా మారాయని వైసీపీ అధినేత - మిగతా 2 లో



## పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి

V రెండు వాహనాలు ధ్వంసం!

V జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి

V డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్ వాహనాల ధ్వంసం

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యాలయంలోకి ఓ అజ్ఞాత వ్యక్తి ప్రవేశించి వీరంగం సృష్టించాడు. పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని రెండు వాహనాలపై దాడి చేసి ధ్వంసం చేయడంతో కార్యాలయ ఆవరణలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం - మిగతా 2 లో

## బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి



Z బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో పర్యటించిన కిషన్ రెడ్డి

Z బస్తీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి

Z మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు ఆదేశం

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, - మిగతా 2 లో

## ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణ

Z ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అంటే ఎందుకంత ప్రేమ?: అసదుద్దీన్ ఫైర్

Z మోదీ ఇజ్రాయెల్ ప్రేమ వెనుక ఉన్నది ఆర్ఎస్ఎస్ భావజాలమేనన్న ఒవైసీ

Z నెతన్యాహు లాంటి యుద్ధ నేరస్తుడిని ఆలింగనం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యలు

Z బంగ్లా మాజీ ప్రధానిని వెనక్కి పంపాలన్న అసదుద్దీన్ ఒవైసీ

Z దేశంలో ముస్లింలపై ద్వేషపూరిత దాడులు పెరిగాయని ఆవేదన

ప్రధాని నరేంద్ర మోదీకి ఇజ్రాయెల్ పట్ల ఉన్న ప్రేమ వెనుక



బలమైన భావజాలం ఉందని, ఆర్ఎస్ఎస్ మరియు జియోనిస్టుల సిద్ధాంతాలు రెండూ ద్వేషం పునాదిగానే సాగుతాయని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మసీదు-ఏ-చౌక్‌లో జరిగిన 'జల్సా-ఏ-యౌమ్-ఉల్-ఖురాన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. గాజాలో 73,000 మంది పాలస్తీనియన్ల మరణానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రభుత్వానికి ప్రధాని మోదీ బహిరంగ మద్దతు తెలపడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమని ఒవైసీ అన్నారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని, ఆయన యూరప్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. - మిగతా 2 లో

## విడతల వారీగా బకాయిల చెల్లింపు ప్రక్రియ షురూ




1 తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట.. రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!

1 పెండింగ్ బకాయిల విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు

1 విడతల వారీగా బకాయిల చెల్లింపు ప్రక్రియ షురూ

1 గ్రామ పంచాయతీలకు సైతం రూ. 389 కోట్ల నిధులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు

# లిక్కర్ స్కాం కేసులో కవితకు క్లీన్ చిట్

# కేటీఆర్ స్పందన

8 లిక్కర్ స్కాం పేరుతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా దెబ్బతీశారంటూ ట్వీట్

8 ఆ నిజం నిలదొక్కుకునే వరకు కాంగ్రెస్, బీజేపీల నుంచి నిరాధార ఆరోపణలు,

8 ఈరోజు కోర్టులో కవితకు న్యాయం జరిగిందన్న కేటీఆర్

8 తమ నేతలపై పెట్టిన కేసులన్నీ అబద్ధమని తేలుతుందని ధీమా

8 కాంగ్రెస్, బీజేపీలు మీడియా ట్రయల్స్‌తో దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శలు

8 కేటీఆర్ తన ప్రకటనలో, "లిక్కర్ స్కాం అనే కట్టుకథతో కేజ్రీవాల్




ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరిగిందని, ఇదే విధంగా తమ పార్టీ నేతలపై పెట్టిన ప్రతి ఒక్క అక్రమ కేసు వీగిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కల్పిత ఆరోపణలతో సృష్టించిన ఈ కేసు ద్వారా బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీశారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. కేటీఆర్ తన ప్రకటనలో, "లిక్కర్ స్కాం అనే కట్టుకథతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చేశారు. అదే కథనాన్ని అడ్డం పెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను రాజకీయంగా నష్టపరిచారు. ఈరోజు కోర్టులో కవిత గారికి న్యాయం జరిగింది. ఇదే స్ఫూర్తితో మా నేతలపై బనాయించిన ప్రతి కేసు అబద్ధమని, రాజకీయ ప్రేరేపితమని, కల్పితమని త్వరలోనే రుజువవుతుంది" అని పేర్కొన్నారు. ఆ నిజం నిలదొక్కుకునే వరకు కాంగ్రెస్, బీజేపీల నుంచి నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ప్రధాన పార్టీలు చేసే ఆరోపణలకు మీడియా ట్రయల్స్ తోడై తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్

## మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కవిత వ్యాఖ్య



« వాస్తవాలు ఒప్పుకో... నేను కాదు మీ అహంకారమే ఓటమికి కారణం: కేటీఆర్‌కు కవిత కౌంటర్

« మద్యం కుంభకోణం కారణంగా బీఆర్ఎస్ ఓడిపోయిందని అభిప్రాయపడిన కేటీఆర్

« ఓటమికి నేను కారణమా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కవిత సవాల్

« ప్రజలకు ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, దోపిడీదారులకు టిక్కెట్లు ఇవ్వడం ఓటమికి కారణమని వెల్లడి

వాస్తవాలు ఒప్పుకో అంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై కేటీఆర్ స్పందించారు. మద్యం కుంభకోణం పేరుతో ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చివేశారని, తెలంగాణలో ఆ కారణంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందని 'ఎక్స్' - మిగతా 2 లో

# మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కవిత వ్యాఖ్య

వేదికగా పేర్కొన్నారు. ఈరోజు కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగిందని అన్నారు. మద్యం కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయంపాలైందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సోదరుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టును చూశానని, తనపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నట్లుగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమా సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రజలకు ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే తిరిగి టిక్కెట్లు ఇవ్వడం, అన్నింటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈరోజు కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకుని మాట్లాడటం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూస్తున్నారని, ఇది సరైనపద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని కేటీఆర్‌కు సూచించారు.

# ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అంటే ఎందుకంత ప్రేమ?: అసదుద్దీన్ ఫైర్

అలాంటి యుద్ధ నేరస్తుడిని ఆలింగనం చేసుకోవడం ద్వారా పాలస్తీనాకు భారత్ ఇన్నాళ్లుగా ఇస్తున్న మద్దతుకు మోదీ తూట్లు పొడిచారని విమర్శించారు. ఇజ్రాయెల్ అనేది ప్రపంచంలోనే ఏకైక జాత్యహంకార దేశమని, వెస్ట్ బ్యాంక్, గాజాలను బహిరంగ జైళ్లుగా మార్చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావించిన ఒవైసీ, ఆర్ఎస్ఎస్, జియోనిస్టుల మధ్య బంధం చాలా పాతదని ఆరోపించారు. 1960లలో జనసంఘ్ ప్రతినిధులు, 1973లో గోపాల్ గాడ్సే ఇజ్రాయెల్ కాన్సుల్ జనరల్‌ను కలిసి ముస్లిం వ్యతిరేక అజెండాపై చర్చించారని ఆయన గుర్తు చేశారు. బంగ్లాదేశ్ అంశంపై స్పందిస్తూ.. అక్కడ హిందువుల రక్షణను తాము కూడా కోరుకుంటున్నామని, అయితే శరణార్థిగా ఉన్న షేక్ హసీనాను తిరిగి బంగ్లాదేశ్ పంపిస్తే ఆ సమస్య పరిష్కారమవుతుందని సూచించారు. దేశంలో రంజాన్ మాసంలో కూడా ముస్లింలపై ద్వేషపూరిత నేరాలు, మూక దాడులు పెరిగిపోతున్నాయని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇక తెలంగాణలో వచ్చే నెలలో జరగనున్న ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డుపెట్టుకుని ఓటర్ల పేర్లను తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

# బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి

మెట్టుగూడ డివిజన్లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు పర్యటించారు. గల్లీ గల్లీ తిరుగుతూ బస్తీ వాసుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డారు. బీజేపీని రాజకీయంగా దెబ్బతీసి, నగరాన్ని మజ్లిస్ పార్టీకి అప్పగించేందుకే ఈ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల సమస్యలను గాలికొదిలేశాయని విమర్శించారు. నగరంలో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందని, వర్షపు నీటి కాలువల్లో పూడిక తీయకుండానే కాంట్రాక్టర్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పాలకవర్గం రద్దయిన నేపథ్యంలో, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# విడతల వారీగా బకాయిల చెల్లింపు ప్రక్రియ షురూ

ప్రభుత్వం తీపి కబురు అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ. 745 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేశారు.

### హామీ నెరవేర్చిన సర్కార్

ఉద్యోగ సంఘాలతో గతంలో జరిపిన చర్చల సందర్భంగా.. పెండింగ్ బకాయిలను విడతల వారీగా క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా ఈ భారీ మొత్తాన్ని కేటాయించింది. జీతాలు, పెన్షన్లు మరియు ఇతర అలవెన్సుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయంతో పెద్ద ఉపశమనం లభించినట్లయింది.

### పంచాయతీలకూ నిధుల పంపిణీ

స్థానిక సంస్థల బలోపేతానికి కూడా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ.389 కోట్ల నిధులను విడుదల చేసింది. దీనివల్ల గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అత్యవసర పనులకు మార్గం సుగమం కానుంది.

# పాక్‌పై ఆత్మాహుతి దాడులు.. 'సూసైడ్ స్క్వాడ్' సిద్ధమన్న ఆఫ్ఘనిస్తాన్

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే.



ఆఫ్ఘనిస్తాన్‌లోని కీలక స్థావరాలపై పాకిస్తాన్ వైమానిక దాడులు చేస్తోంది. నేరుగా 'ఓపెన్ వార్' అంటూ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాక్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు ఆఫ్ఘనిస్తాన్ ఆత్మాహుతి దాడులకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా సూసైడ్ స్క్వాడ్‌ను ఆఫ్ఘన్ సిద్ధం చేసిందని స్థానిక మీడియా పేర్కొంది. బెల్టు బాంబులు, కారు బాంబులతో తమ ఆత్మాహుతి దళం సిద్ధంగా ఉందని, పాక్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. తాలిబన్ల అగ్రనేత హమ్దుల్లా ఫిత్రాత్ మాట్లాడుతూ పాకిస్తాన్ సరిహద్దులోని దురంద్ లైన్ వద్ద పక్తియా, పక్తికా, ఖోస్ట్ ప్రాంతాల్లో తమ సైన్యం దాడులు చేస్తోందన్నారు. మరోవైపు పాకిస్తాన్ కీలక పట్టణాలైన ఇస్లామాబాద్, అబోటాబాద్, నౌషేరా, జమ్రుద్ ప్రాంతాలపై తమ వాయుదళం వైమానిక దాడులు చేసిందని ఆఫ్ఘనిస్తాన్ రక్షణశాఖ వెల్లడించింది. ఈ రోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో దాడులు చేసినట్లు తెలిపింది. ఉదయం తమ దేశంలోని కాబూల్, కాందహార్ వంటి పట్టణాలపై దాడులు చేసినందుకు ప్రతీకారంగా తాము కూడా పాకిస్తాన్‌లోని స్తావరాలపై దాడులు చేసినట్లు ఆఫ్ఘన్ రక్షణ శాఖ పేర్కొంది. ఈ దాడులకు సంబంధించి 133 మంది ఆఫ్ఘన్ తాలిబన్లను అంతమొందించామని, 200 మందికిపైగా ఆఫ్ఘన్లు గాయపడ్డారని పాక్ పేర్కొంది. అయితే, తమ దాడుల్లో 55 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని, 19 సైనిక పోస్టులను స్వాధీనం చేసుకున్నామని ఆఫ్ఘనిస్తాన్ ప్రకటించింది. ఇరువైపులా దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని సైనిక స్తావరాలతోపాటు సాధారణ ప్రజలపై కూడా పాక్ దాడులు చేస్తోంది. 22 ఆఫ్ఘన్ మిలిటరీ క్యాంపులపై పాక్ దాడి చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌తో చర్చలు జరపాలని ఆఫ్ఘనిస్తాన్ భావిస్తోంది.

# రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది: నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి – 75 ఏళ్ల యువకుడు చంద్రబాబు ఈ సందర్భంగా తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు గురించి లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఒక 'టఫ్ టాస్క్‌మాస్టర్' అని, 10 కిలోలు ఎత్తగలిగితే 14 కిలోల లక్ష్యం నిర్దేశిస్తారని, అది సాధిస్తే 18 కిలోల బరువు మోయమంటారని, దీనికి అంతం ఉండదని అన్నారు. ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడమే తమ పని అని తెలిపారు. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని, ఆయన టేబుల్ వద్దకు తీసుకొచ్చే శక్తి అమోఘమని ప్రశంసించారు. "క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి ఒక మీటింగ్‌లో చంద్రబాబు అడిగినప్పుడు, స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ చదివినా నాకు దానిపై అవగాహన లేదు. నేను టేబుల్ కింద ఫోన్‌లో చాట్‌జీపీటీలో వెతుక్కోవాల్సి వచ్చింది. ఆయన ఆలోచనలను అందుకోవడం చాలా కష్టం" అని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు.

### లడ్డూ కల్తీపై క్షమాపణ.. కఠిన చర్యలు

తిరుమల లడ్డూ ప్రసాదం అంశాన్ని లోకేశ్ తీవ్రంగా పరిగణించారు. 2019-24 మధ్య లడ్డూ తయారీలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, రసాయనాలు వాడారని అంగీకరించారు. జగన్ హయాంలో జరిగిన ఈ అపచారానికి, రాష్ట్ర మంత్రిగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజానికి క్షమాపణ చెబుతున్నట్లు ప్రకటించారు. లడ్డూ ప్రసాదంతో భక్తులకు ఉన్న భావోద్వేగ బంధాన్ని గుర్తుచేశారు. ఈ కల్తీకి బాధ్యులైన వారిని, సిట్ నివేదిక ప్రకారం మాజీ టీటీడీ ఛైర్మన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు చేయడానికి ఎవరైనా వెయ్యి సార్లు ఆలోచించేలా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలో ప్రపంచ స్థాయి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

### సోషల్ మీడియా, జాతీయ అంశాలపై..

చిన్నారులపై సోషల్ మీడియా ప్రభావం గురించి మాట్లాడుతూ, 11 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను పూర్తిగా దూరంగా ఉంచాలని, 16 ఏళ్లలోపు వారికి వయసుకు తగిన కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండాలని నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. దీనిపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇక జాతీయ అంశాలపై స్పందిస్తూ, ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సులో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. తాము ఎప్పుడూ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను స్వాగతించామే తప్ప, గత ప్రభుత్వాల మాదిరిగా అడ్డుకోలేదని స్పష్టం చేశారు. యూఎస్ ట్రేడ్ డీల్ గందరగోళ సమయంలో సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుని ఆక్వా రైతులకు అండగా నిలిచామని, కొత్త మార్కెట్లను అన్వేషించామని తెలిపారు.

# ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంతకమే: జగన్

మొదటిపేజీ తరువాయి – జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న డయేరియా, కల్తీ పాల మరణాలు ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దమని ఆయన విమర్శించారు. పరిపాలనపై పట్టుకోల్పోయిన పాలకులు, ప్రతిపక్షంపై బురద చల్లడం, కక్ష సాధింపులపైనే దృష్టి పెట్టారని, ప్రజల ప్రాణాలను గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. వారంలోనే శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా డయేరియా ప్రబలి ఐదుగురు మరణించగా, 200 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారని జగన్ గుర్తుచేశారు. అదే వారంలో రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోషణ ఇవ్వాల్సిన పాలు, దాహం తీర్చాల్సిన నీళ్లు ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 14 నెలల్లో రాష్ట్రంలోని హాస్టళ్లు, విద్యాసంస్థల్లో సుమారు 25 ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని, వీటి వల్ల 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని జగన్ వివరించారు. కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో తాజాగా 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురయ్యారని, గతంలో ఇదే పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మరణించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను జాతీయ మీడియా సైతం ఎండగడుతోందని తెలిపారు. గడచిన 18 నెలల్లో చేబ్రోలు, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం వంటి అనేక ప్రాంతాల్లో డయేరియా ప్రబలి వందలాది మంది అస్వస్థతకు గురై, డజన్ల కొద్దీ మరణాలు సంభవించాయని జగన్ ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపానికి స్పష్టమైన నిదర్శనమన్నారు. ఆహార భద్రత, సురక్షిత నీటి సరఫరా వంటి కనీస బాధ్యతలను కూడా ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని, రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి చిత్తశుద్ధితో పరిస్థితిని సమీక్షించాలని జగన్ డిమాండ్ చేశారు. లోపాలను గుర్తించి సరిదిద్దాలని, సురక్షిత నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని, ఆహార భద్రత పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వం నుంచి అద్భుతాలు కోరుకోవడం లేదని, మరిన్ని ప్రాణాలు పోకముందే మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని మాత్రమే ఆశిస్తున్నారని జగన్ పేర్కొన్నారు.

# పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి

మొదటిపేజీ తరువాయి – నిందితుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన నీలాద్రిగా గుర్తింపు పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో మానసిక స్థితిపై అనుమానాలుఘటనపై ఐజీ, ఎస్పీల విచారణ.. రాజకీయ కుట్ర కోణంలోనూ దర్యాప్తు ఉదయం విజయవాడ నుంచి ఆటోలో వచ్చిన సదరు వ్యక్తి నేరుగా కార్యాలయం లోపలికి ప్రవేశించాడు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ఓ) గదిలోకి వెళ్లి సుమారు పావుగంట సేపు అక్కడే గడిపాడు. భద్రతా సిబ్బంది అతడిని ప్రశ్నించడంతో వాగ్వాదానికి దిగి, వారిని తోసివేశాడు. అనంతరం అక్కడే ఉన్న ఒక కర్రను తీసుకుని కాన్వాయ్‌లోని వాహనాల అద్దాలను పగులగొట్టాడు. వెంటనే అప్రమత్తమైన జనసేన సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని మంగళగిరి పోలీసులకు సమాచారం అందించారు. నిందితుడిని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన నీలాద్రిగా పోలీసులు గుర్తించారు. ప్రజావాణి కార్యక్రమంలో తన సమస్యపై వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం. అయితే, విచారణ సమయంలో అతడు పొంతనలేని సమాధానాలు ఇస్తుండటంతో, అతడికి మతిస్థిమితం సరిగా లేదేమోనని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన తెలిసిన వెంటనే గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితుడిని స్వయంగా విచారించారు. కేవలం మానసిక స్థితి కారణంగానే దాడి చేశాడా? లేక దీని వెనుక ఏదైనా రాజకీయ కుట్ర దాగి ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే కార్యాలయం వద్ద డ్రోన్ సంచారం కలకలం రేపిన నేపథ్యంలో, తాజా ఘటనతో జనసేన శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను పవన్ కల్యాణ్ బొత్స త్వరగా కోలుకోవాలన్న పవన్ కల్యాణ్ ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థన ఓ ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎంవైసీపీ మాజీ మంత్రి, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు వార్తలు రావడం తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బొత్స సత్యనారాయణ త్వరగా కోలుకోవాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. "శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ త్వరగా ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షిస్తున్నాను. బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను" అని తన ప్రకటనలో పేర్కొన్నారు.

# లిక్కర్ స్కాం కేసులో కవితకు క్లీన్ చిట్... కేటీఆర్ స్పందన

విమర్శించారు. "దురదృష్టవశాత్తు ఇదే 'న్యూ ఇండియా'లో కొత్త ధోరణిగా మారింది. ఇక్కడ ఆధారాలతో పనిలేదు, ఆరోపణలు చేస్తే చాలు. న్యాయ ప్రక్రియ స్థానంలో మీడియా కథనాలు ప్రచారం పొందుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ, ఎన్ని కుట్రలు చేసినా, ఎంత దుష్ప్రచారం చేసినా చివరికి న్యాయమే గెలుస్తుందని, తమపై మోపిన కేసులన్నీ అవాస్తవాలని తేలిపోవడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం: కేటీఆర్ వెలుగుమట్ల భూదాన్ భూ బాధితులను కలిసిన కేటీఆర్ 60 ఎకరాల భూమిపై ముగ్గురు మంత్రుల కన్ను పడిందని ఆరోపణ పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చేశారని మండిపాటు ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు 4000 మంది పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చివేయడం ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. బాధితులకు అండగా ఉంటామని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులే ఈ అక్రమాలకు సూత్రధారులని కేటీఆర్ ఆరోపించారు. సుమారు 60 ఎకరాల విలువైన భూదాన్ భూములపై మంత్రుల కన్ను పడిందని, వారి అక్రమ సంపాదన కోసమే పేదలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు నేరుగా ఇక్కడికి వచ్చి బాధితులకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏ తప్పు జరగనప్పుడు ఆర్డీవోను ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించిన ఆయన, ఒక అధికారిని బలిపశువు చేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. పేదల ఉసురు తగిలి తీరుతుందని, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మంత్రుల వైఖరిని అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. పట్టాలు సక్రమంగా ఉన్నా, కేవలం కాంగ్రెస్ నేతల వంకర బుద్ధితోనే ఈ దాడులు జరిగాయని ధ్వజమెత్తారు. "ఒకప్పుడు దేశంలో ఒరిజినల్ గాంధీలు ఉండేవారు, ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు తయారయ్యారు" అంటూ ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చిన పాపం మంత్రులను విడిచిపెట్టదని అన్నారు.

# అవినీతి.. అరాచకం.. కాంగ్రెస్ జోడెడ్లు.. గులాబీ జెండాపైనే ప్రజల విశ్వాసం

**నడిగడ్డ ఎన్నికల ఫలితాలే నిదర్శనం**

**అక్కడి ప్రజాతీర్పు రాష్ట్రానికి స్ఫూర్తి**

**రెండేండ్ల తర్వాత గులాబీ ప్రభంజనం**

**కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం**

**బీఆర్ఎస్‌తోనే పల్లెలు, పట్టణాల అభివృద్ధి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**మూడు మున్సిపల్‌కౌన్సిలర్లకు సన్మానం**

కాంగ్రెస్ వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కనుమరుగై అరాచకాలు తెరపైకి వచ్చినయ్. ఆ పార్టీ నాయకులు అధికారం అండతో రెచ్చిపోతున్నరు. నాడు డబుల్ బెడ్రూమ్‌లు ఎలా కట్టాలి? పల్లె ప్రకృతివనాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి? వైకుంఠధామం ఏచోట నిర్మించాలి? ఇంటింటికీ నల్లా నీళ్లు ఎట్లివ్వాలి? అని కేసీఆర్ ఆలోచిస్తే.. ఉన్నవాటిని ఎట్లా తగులబెట్టాలి? నిర్మించిన కట్టడాలను ఎట్లా కూలగొట్టాలి? పేదలను ఏవిధంగా కాల్చుకుతినాలా? అని కాంగ్రెస్ పెద్దలు ఆలోచిస్తున్నరు.

**–కేటీఆర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ) : కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగితే అవినీతి, అరాచకమే కాంగ్రెస్‌కు జోడెడ్లుగా మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో పసికందు మరణం, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేశ్ లాకప్‌డెత్, ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇండ్ల కూల్చివేత ఘటనలు కాంగ్రెస్ అరాచకపర్వానికి తిరుగులేని సాక్ష్యాలని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరిట ఆశలు రేకెత్తించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత పేదల ఆవాసాలను కూల్చి వారి బతుకులను రోడ్డున పడేస్తున్నదని విమర్శించారు. మొన్నటిదాకా నివాసాలతో కళకళలాడిన ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల, ఇప్పుడు మిగిలిన మొండి గోడలతో గాజాను తలపిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఛిద్రమైన పేదల బతుకులే కాంగ్రెస్ పాలనా వైఫల్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. అలంపూర్ నియోజకవర్గపరిధిలోని అలంపూర్, గద్వాల, ఐజ మున్సిపాలిటీల్లో గెలిచిన బీఆర్ఎస్ కౌన్సిలర్లకు శుక్రవారం తెలంగాణ భవన్‌లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరై మున్సిపల్ ఎన్నికల విజేతలను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా నడిగడ్డలో గులాబీ జెండా ఎగురడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా అలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు పలుకడం విశేషమని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్, గద్వాలలో విజయం సాధించామని గుర్తుచేశారు. మొన్న సర్పంచ్, నిన్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘనవిజయాలు నమోదు చేశారని గుర్తుచేశారు. నడిగడ్డ ప్రజాతీర్పు రాష్ట్రమంతటికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు అంకితభావంతో పనిచేయడంతోనే బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించిందని స్పష్టంచేశారు. వారిద్దరు నాయకులు మున్ముందు ఇదే విధానంలో పార్టీని ముందుకుతీసుకెళ్లాలని సూచించారు.

### నిజాయితీ కలిగిన మోసగాడు రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడని ఎద్దేవా చేశారు. గతంలో చెప్పినట్టుగానే అధికారపీఠమెక్కి ఓట్లేసిన ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. మొన్న గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్లు ఇచ్చే సత్తా తెలంగాణకు ఉన్నదని నిస్సిగ్గుగా ప్రకటించారని చెప్పారు. ఇప్పుడు ఆ కోట్ల కోసమే దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఘోరీకట్టి ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. హస్తంపార్టీ రెండేండ్ల పాలనలో ఏ ఒక్కరికీ మేలు జరుగలేదు కానీ అన్ని వర్గాలను దగా చేస్తున్నదని విమర్శించారు. అదునుకు రైతుబంధు ఇవ్వకుండా, సకాలంలో ఎరువులు సరఫరా చేయకుండా రైతులను ఇబ్బందులపాల్జేస్తున్నదని దుయ్యబట్టారు. యూరియాను షాపుల్లో అందుబాటులో ఉంచకుండా యాప్‌ల పేరిట అన్నదాతలను అరిగోసపెడుతున్నదని దుమ్మెత్తి పోశారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోయిందని, అందుకే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు ఆ పార్టీ అడ్డదారులు తొక్కిందని విమర్శించారు.

### ప్రలోభాలపై అప్రమత్తంగా ఉండాలి



మరో రెండేండ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని కేటీఆర్ పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ గెలిచిన ప్రాంతాలకు కాంగ్రెస్ సర్కార్ నిధులు మంజూరు చేసే అవకాశం లేదని, ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన కౌన్సిలర్లు ఆచితూచి వ్యవహరించాలని ఉద్బోధించారు. అధికార కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులతోనే శక్తిమేరకు హామీలు నెరవేర్చే ప్రయత్నం చేయాలని కోరారు. అంతేగాని పార్టీ నుంచి ఫిరాయించి ప్రజాతీర్పును అపహాస్యం చేయవద్దని చెప్పారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత మిగిలిన మూడేండ్ల పాలనలో మున్సిపాలిటీలకు నిధుల వరద పారించి బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సలీం, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, అలంపూర్ మున్సిపల్ చైర్మన్ జయ రాముడు, వైస్ చైర్మన్ విక్రమ్, ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేశ్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు పాల్గొన్నారు.

### ఇసుక దోపిడీకే చెక్‌డ్యామ్‌ల పేల్చివేత

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇసుక దోపిడీ కోసం చెక్‌డ్యామ్‌లను సైతం పేల్చివేసేందుకు కాంగ్రెస్ పాలకులు వెనుకాడటం లేదని కేటీఆర్ మండి పడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో భవన నిర్మాణం కోసం ఓ కాంగ్రెస్ సర్పంచ్ పల్లెప్రకృతివనంలోని 200 పచ్చని చెట్లను నరికివేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కుమ్మెర మల్లన్న జాతరలో కాంగ్రెస్ నేతల అరాచకానికి రెండునెలల పసికందు బలైపోయిందని, బాధ్యులపై కేసులు నమోదు చేయకపోవడం శోచనీయమని వాపోయారు.

# ప్రాధాన్యత పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

## త్వరగా ప్రతిపాదనలు సిద్ధంగా చేసి పంపించాలి :

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి, ఫిబ్రవరి 27(శ్రీచక్ర)** : అన్ని నియోజక వర్గాలు,జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్టీవో రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అన్ని నియోజకవర్గాలు,జిల్లా కు సంబంధించిన ప్రాధాన్యత పనులపై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు,నగర పాలక సంస్థ కమీషనర్ మౌర్య, ఆర్ డి ఓ లు, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని తెలిపారు.ఆర్ అండ్ బి ,ఇరిగేషన్,తుడా,మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత గల పనులకు సంబంధించి రోడ్డు నిర్మాణ పనులు, ఇరిగేషన్ పెండింగ్ పనులు,పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్ట్స్ ల భూసేకరణ,రైల్వే,జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు,తదితర దీర్ఘకాలిక పెండింగ్ పనులు వివరాలు ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని త్వరితగతిన సిద్ధం చేసి పంపేలే చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడ్కో ఈ ఈ దేవిక, సి పి ఓ..కలెక్టరేట్ ఏవో ఎ ఓ, సెక్షన్ సూపర్నెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం హాజరవ్వండి... అభివృద్ధి కోసం అడుగు వేయండి!"

## పౌరహక్కుల దినోత్సవంను సద్వినియోగం

## చేసుకోవాలి:డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు



**బి ఎన్ కండ్రిగ, ఫిబ్రవరి 27(శ్రీచక్ర)**:బి ఎన్ కండ్రిగ మండలం నీర్పాకోట,వరదయ్యపాలెం మండలం,మరదవాడ ఎస్ టి కాలనీలో,సత్యవేడు మండలం దళవాయి అగ్రహారం హరిజనవాడ లలో పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరుకానుండగా, మండలంలోని షెడ్యూల్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్ తెగలు (ఎస్టి) ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన పొందాలని డీవీఎంసీ సభ్యులు గుత్తి త్యాగరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రక్షణ చట్టాలు,విద్యా--ఉపాధి అవకాశాలపై పూర్తి వివరాలు తెలియజేయబడతాయి. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అరుదైన అవకాశం ఇది.ఇప్పటికే సత్యవేడు,బి ఎన్ కండ్రిగ లో పలుచోట్ల,వరదయ్యపాలెం మండలం లో కారిపాకం,సంతవేలూరు,కురింజలం, వీకేఆర్పై కాలనీ,చెదులపాకం గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని త్యాగరాజు అన్నారు.అదే ఉత్సాహంతో మరదవాడలో జరిగే పౌరహక్కుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుత్తి త్యాగరాజు కోరారు."మన హక్కులు -- మన బాధ్యత... మన అభివృద్ధి -- మన చేతుల్లోనే!" కాబట్టి ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రతి కుటుంబం తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీవీఎంసీ సభ్యులు గుత్తి త్యాగరాజు విజ్ఞప్తి చేశారు.

# ఆర్డీవోను మర్యాదపూర్వ కలిగిన బిజెపి నాయకులు



**మార్కాపురంఫిబ్రవరి27(శ్రీచక్ర)**: మార్కాపురం పట్నంలోని ఆర్డీవో ప్రభాకర్రావు..మ.ర్యాదపూర్వకం గా కలసిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వంతుల కృష్ణ మరియు శాసనాల సరోజిని కలిసి నూతన జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లాకుల సుబ్బారావు మరియు బిజెపి నాయకులు కలవడం జరిగింది

# ధర్మానికి మూలం గోవు.:గో సంపదను కోపాడుకోవాలి

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**ఆవుకు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర)** : ధర్మానికి మూలమైన గోవును, గోసంపదను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఇది వ్యక్తి బాధ్యత కాదు, సమిష్టి బాధ్యత అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అవుకు మండలం, కొండమనాయుని పల్లె గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులందరికీ గ్రామ భక్తసమాజం మహాప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో వై.వి. శివారెడ్డి, ఆకుల విశ్వనాధరెడ్డి, ఆకుల నాగిరెడ్డి, బోర్వెల్ శివారెడ్డి, నలుబోలు మల్లారెడ్డి, బోయ జయమ్మ, మోహనరెడ్డి, ఎద్దుల సుబ్బ రాయుడు, గొల్ల వెంకటప్ప, చాకలి కొత్తన్న, గొల్ల శివరాం, పూజారి గురువయ్య, యల్లాల నాగలక్ష్మి, కోనేటి సుబ్బమ్మ, బోయ శేషమ్మ, మంగలి వెంకటప్ప, యర్రగొల్ల రాజశేఖర్, బోయ దస్తగిరి, ఆకుల లక్ష్మి దేవమ్మ, ఆదిలక్ష్మి, మారేమడుగుల లక్ష్మిదేవి, యర్రగొల్ల లక్ష్మిదేవి, ఆకుల పుల్లారెడ్డి, రామాపురం శివారెడ్డి,ఎన్. నారాయణ రెడ్డి, జూనూతల నాగేంద్రుడు, సిద్దయ్య, రామసుబ్బన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తాదులందరికీ హైదరాబాదులో ఉంటున్న బోయ షేక్షావలి అన్నప్రసాదానికి సహకరించారు.



# తుమ్మలచెరువు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ వలి





**మార్కాపురం ఫిబ్రవరి 27 ( శ్రీ చక్ర)**:మార్కాపురం తుమ్మల చెరువు గ్రామం లో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి.ఈరోజు తుమ్మలచెరువు గ్రామం తర్లపాడు మండలం మార్కాపురం జిల్లా లో ఉచిత మెడికల్ క్యాంపు ను ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తరపున డెంటల్ , ఆప్తోలజీ, గైనొకాలజీ, మరియు జనరల్ విభాగానికి చెందిన డాక్టర్లు మరియు సిబ్బందులురావడం జరిగింది మరియు ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ తరపున కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా ఓపి , రక్త పరీక్షలు మరియు మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగించారు. 242 ఓపీలు నమోదయాయి. ఈ కార్యక్రమం తర్వాత ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తుమ్మలచెరువు గ్రామానికి వచ్చినటువంటి డాక్టర్లకుమరియు వైద్య సిబ్బంది లకు దృశ్యాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం వారికి మరియు ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ వారికి డాక్టర్ మహబూబ్ వలి కృతజ్ఞతలు తెలిపారు.ఈయన చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి జాతీయ ,అంతర్జాతీయ మరియు వివిధ రాష్ట్రాల ఎన్జీవోల 114 అవార్డులను స్వీకరించారు మరియు 22 డాక్టరేట్ అవార్డులను వివిధ సంస్థలు అందజేశాయి. ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారత ఉపాధ్యక్షులుగా మరియు సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ ,కరప్షన్ ఫ్రీ ఇండియా ,యోగ్దానం సహారా సమితి , స్వర్నిమ్ భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్, భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికెట్ ఈ ఐదు సంస్థలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మరియు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఒంగోలులో జనసేన సభ్యత్వ నమోదు ఉత్సవాలు ప్రారంభం



**మార్కాపురం ఫిబ్రవరి 27 (శ్రీ చక్ర )**:మార్కాపురం ఒంగోలు నగరంలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో "జనసేన ఉద్యమీ సభ్యత్వ నమోదు ఉత్సవాలు" కార్యక్రమం,నీ ప్రారంభమైంది. ఇటీవల జనసేనలో చేరిన అనంతరం తొలిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ, వార్డు స్థాయిలో సభ్యత్వనమోదువిస్తరించాలంటూపిలుపునిచ్చారు. బాలినేని చేరికతో ఒంగోలు సహా ఉమ్మడి ప్రకాశం--మార్కాపురం ప్రాంతాల్లో గెలుపు అవకాశాలపై కేడర్‌లో ఆశలు పెరిగినట్లు కార్యకర్తలు పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన మాజీ డీఆర్‌సీసీ సభ్యుడు ఎం.ఎన్. రెడ్డి, కంభం వెంకట రమణరావు, బట్టగిరి మురళి రెడ్డి, గంటా కృష్ణారెడ్డి, అమరావతి జ్యోతి న్యూస్ చీఫ్ అన్వర్ హుస్సేన్, అమరావతి జ్యోతి న్యూస్ పల్నాడు డివిజన్ ఇంచార్జి ఆమిర్ ఖాన్, బాలకృష్ణ, కల్లు గురవయ్య, మురళీధర్ రెడ్డి తదితరులు బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు. కార్యక్రమం ప్రధానంగా పార్టీ విస్తరణపై కేంద్రీకృతమై ఉండగా, భారీ సంఖ్యలో కొత్త సభ్యత్వాలు నమోదు అయినట్లు స్థానిక నాయకులు తెలిపారు.

# పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే స్వాగతిస్తాం

## వెలుగొండ ప్రాజెక్టు జూలై నాటికి పూర్తిచేస్తే స్వాగతిస్తాం

## మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు




**మార్కాపురం ఫిబ్రవరి 27 (శ్రీ చక్ర)**:మార్కాపురం జిల్లా ఈనెల 25వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో మాట్లాడిన మాటలపై శుక్రవారం నాడు వైసీపీ కార్యాలయంలో మాట్లాడిన..మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు తామే మొదలుపెట్టి తామే పూర్తి చేస్తాము అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని. వెలుగొండ ప్రాజెక్టు మొదలు మొదలుపెట్టిన నారా చంద్రబాబు నాయుడు 1996 నుంచి 2004 వరకు 8 సంవత్సరాల కాలంలో వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన మాటయితే వాస్తవం కానీ ప్రాజెక్టుకు సంబంధించి ఒక తట్ట మట్టి తీయలేదు ఒక రూపాయి ఖర్చు పెట్టలేదు ఒక గజం స్థలం కూడా ల్యాండ్ ఎక్విజేషన్ చేయలేదని అన్నారు. ఆ తర్వాత 2014 నుంచి 2019 వరకు కాగ్ నివేదిక ప్రకారం 1150 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. మొత్తం వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి 9000 కోట్ల రూపాయల అవసరమైతే అన్న మీరు ఇప్పటివరకు 5,450 కోట్లు మాత్రమే ప్రాజెక్టుపై ఖర్చు చేశారని. ఇంకా 3500 కోట్ల రూపాయల అవసరమైతే మరి మీరు టన్నెల కోసమే 496 కోట్లు నిధులను విడుదల చేశారు. అలాగే ఈ సంవత్సరం జూలై నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని అన్నారు. మరి మిగిలిన నిధులను బడ్జెట్లో ప్రస్తావించలేదు మరి ఎలా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గత 100 సంవత్సరాలుగా చుక్కల భూమి మరియు అసైన్మెంట్ భూములు రైతులకు 20ఏళ్ల కింద తమ పొలాలు రైతులకు హక్కుదారులుగా చేసేందుకు 100 సంవత్సరాల పైగా ఇంతమంది ముఖ్యమంత్రి చేయని పనిని జగన్మోహన్ రెడ్డి చేశారు. కానీ వారు ల్యాండ్ టైటిలింగ్ పాస్ పుస్తకానికి వారు ఫోటో పెట్టుకోవడం ఆయన చేసిన తప్పు. ఇప్పుడు ఆ ల్యాండ్ టైటిల్ ని మీరేం చేశారు ఒక ఫోటో మాత్రమే తీసేసారు. అంటే ప్రతిపక్షంలో ఉన్న మీరు మీ ప్రభుత్వ భూములను జగన్మోహన్ రెడ్డి కాజేస్తారు అని ప్రచారం చేసి అధికారులకు వచ్చిన మీరు ఇప్పుడు ఒక ఫోటో మాత్రం తీసేసి ల్యాండ్ టైటిల్ ని మీరు ఎలా నడిపిస్తున్నారు అంటే ప్రజలను మీరు మోసం చేయట్లేదా అని ప్రశ్నించారు.

# శ్రీమఠంలో ఏకాదశి



**మంత్రాలయం, ఫిబ్రవరి 27,(శ్రీచక్ర)** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శుక్రవారం ఏకాదశి సందర్భంగా నిత్య పూజలు, అన్న దాన ప్రసాదాలకు విరామం పలికారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు నిజ మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.నేడు (శనివారం) ద్వాదశి సందర్భంగా పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు.

# ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్'కు క్లీన్ షీట్‌లి

## సిబిఐ లాంటి అత్యున్నత సంస్థలపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది

## అరవింద్ కేజ్రీవాల్ మీద ప్రధాని మోదీ, అమీత్ షాల కుట్ర బయటపడింది




**మార్కాపురం ఫిబ్రవరి 27 (శ్రీ చక్ర):మార్కాపురం** – న్యాయం ఎప్పటికీ ఓడిపోదని అందుకు ఉదాహరణే నేటి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వాల్, ఉపముఖ్యమంత్రి మనీష్ షిసోడియాల'పై మోపిన తప్పుడు ఢిల్లీ మద్యం స్కాం కేసులో సిబిఐ లాంటి అత్యున్నత సంస్థపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందంటే వ్యవస్థలపై దేశ ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని అత్యున్నత కేంద్ర సంస్థలను రాజకీయ కుట్రలకు ఉపయోగించుకుంటున్న బిజెపి పార్టీకి, ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాలకు ఈ తీర్పు చెంప పెట్టని ఆమ్ ఆద్మీ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ ఎద్దేవా చేశారు. ఢిల్లీ ప్రజల అదరభిమానాలు చూరగొని అవినీతి లేనిపాలన కొనసాగిస్తూ తిరుగులేని, అవినీతి లేని, మచ్చలేని రాజకీయ నాయకుడైన అరవింద్ కేజ్రీవాల్'ను రాజకీయంగా ఎదుర్కోలేని బిజెపి పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీ, అమీత్ షాల కుట్రలు నేటి తీర్పుతో బట్టబయలు అయినాయని అన్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ,మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు మచ్చలేని నాయకులని తప్పుడు కేసులు బనాయించిన సిబిఐపై ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని తెలిపారు. అధికారం కోసం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అధికారమే పరమావధిగా భావిస్తూ వ్యవస్థలన్నీ తమ గుప్పెట్లో పెట్టుకొని బిజెపి ఆడుతున్న కపటనాటకాలను దేశ ప్రజలు ఇక చూస్తూ ఊరుకోరని బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పే కాలం ఆసన్నమైనదని అన్నారు. బిజెపి పార్టీ ఈ దేశాన్ని పరిపాలించే నైతిక అర్హతను కోల్పోయిందని సుదర్శన్ అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతూ ప్రజా ప్రభుత్వాన్ని కొనసాగిస్తూ తిరుగులేని నాయకుడిగా కొనసాగుతున్న అరవింద్ కేజ్రీవాల్'పై తప్పుడు కేసులు బనాయించి ఆరు నెలలు జైలులో పెట్టిన ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాలు తక్షణమే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ తీర్పుతో బిజెపి పార్టీకి నూకలు చెల్లాయని ఇక దేశవ్యాప్తంగా వారి తప్పుడు విధానాలను ప్రజల్లోకి తీసుకుపోతామని, అవినీతి లేని పాలనే ధ్యేయంగా ఈ దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ పనిచేస్తుందని భావి భారత ప్రధాని అరవింద్ కేజ్రీవాల్ అని ఆయన నాయకత్వంలో ఈ దేశానికి మంచి పరిపాలన అందబోతుందని జోస్యం చెప్పారు.

# ట్రాఫిక్ అంతరాయం, వాహనాలను దొంగలించి, నేరాలకు పాల్పడే వారు తస్మాత్ జాగ్రత్త

## కర్నూలు నగరంలో 722 మ్యాట్రిక్స్ సిసి కెమెరాలు , 100 AI

## ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ సీసీ కెమెరాల నిఘా

## నిబంధనలు ఉల్లంఘిస్తే.,,ఈ చలాన్లతో జరిమానాలు

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్






**కర్నూలు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర)**: కర్నూలు పట్టణంలోని ప్రధాన రహదారులు, ట్రాఫిక్ కూడళ్లు , ముఖ్య మైన రద్దీ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఆధునిక మ్యాట్రిక్స్ మరియు ాూ× సీసీ కెమెరాలు 24 గంటలపాటు నిఘా పర్యవేక్షణ కొనసాగుతున్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని , ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే ( ఆటోలు , భారీ వాహనాలు , టూ వీలర్స్ , ఇతర అన్ని రకాల వాహనాలు) వాహనాలను ఆధునిక మ్యాట్రిక్స్ మరియు ాూ × సిసి కెమెరాల ద్వారా గుర్తించి, ఆటోమేటిక్ విధానంలో ఈ-చలాన్ ల జరిమానాలు విధిస్తామన్నారు. ఆటోలను ట్రాఫిక్ లో ఎక్కడపడితే అక్కడ రోడ్డుకు అడ్డదిడ్డంగా నిలపడం, అధిక వేగంతో వాహనాలను నడుపుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం, స్నేక్ డ్రైవింగ్ , ర్యాష్ డ్రైవింగ్ , సైలెన్సర్లు తీసి వేసి బైక్ లు నడపడం, రెడ్ సిగ్నల్స్ దాటడం, మైనర్ డ్రైవింగ్ , ట్రిపుల్ రైడింగ్, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి పలు రకాల ఉల్లంఘనలను సిసి కెమెరాల ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు అన్ని రకాల వాహనదారులు, ఆటోల డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రక్షణ, పర్యవేక్షణ, నిఘా కొరకు 722 మ్యాట్రిక్స్ సిసి కెమెరాలతో పాటు , 100 ాూ × ( ాూ × ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ) సిసి కెమెరాలకు సాంకేతికతను రూపొందించారన్నారు. నిబంధనలు పాటించని వారి పై చట్ట పరమైన చర్యలు తప్పవని , ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించి పోలీసు శాఖకు సహకరించాలని కర్నూలు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# జనగణన--2027ను విజయవంతం చేయాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్







**కర్నూలు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర)**: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి జనగణన--2027 ప్రకియను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జి. పుల్లయ్య ఇంజినీరింగ్ ఒ టెక్నాలజీ కళాశాలలో భారత జనగణన--2027 తొలి దశలో భాగంగా నిర్వహించనున్న గృహ జాబితా (ఊశీబంవ ాఆఱఅఅస్త్ర) మరియు గృహ జనగణన కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని తెలిపారు. ప్రతి పౌరుని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు జనగణన గణాంకాలు ప్రణాళికా రచన, నిధుల కేటాయింపు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు కీలకమని స్పష్టం చేసిన ఆయన, గృహ జాబితా నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను హెచ్చరించారు. గ్రామం నుండి నగరం వరకు సమన్వయంతో పని చేసి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో జనగణన--2027 కార్యక్రమాన్ని సమగ్రంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, పురపాలక శాఖల అధికారులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో గృహ జాబితా విధివిధానాలు, డిజిటల్ డేటా సేకరణ, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం తదితర అంశాలపై నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జనగణన అధికారి జాయింట్ డైరెక్టర్ డా.జగన్నాథ్, డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ భరిహా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో (ఇంచార్జి) కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పం ఎలా ఉన్నా, చదివించే లక్షణం ముఖ్యం






వేమూరి సత్యనారాయణ (వేమూరి సత్యం) కథారచయితగా, సినీ రచయితగా ఎన్నదగిన కథలు రాశారు. 'జ్యోతి' మాసపత్రికకు ఎడిటర్‌గా పని చేస్తూ కొన్ని వందల కథలను ఎంపిక చేసి ప్రచురించారు. ఒకప్పుడు ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించిన 'మీరా' నవలా రచయిత్రి సత్యంగారి డిస్కవరీనే! అలాంటి సత్యంగారు ఇటీవల ఒక అరుదైన ఫీట్ చేశారు. తన ఎనభయ్ ఏళ్ళ వయసులో 'ఎనభయ్‌లో ఇరవై' అంటూ మొదటి కథాసంపుటిని ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయనతో చిన్న సంభాషణ! ఎనభయ్ ఏళ్ళ వయసులో మొదటి కథా సంపుటి! ఎలా ఉంది మీ అనుభూతి? అనుభూతి ఆశించి పుస్తకం తీసుకురాలేదు. ఒక స్నేహితుడి ఆలోచన, నా శ్రీమతి ప్రోత్సాహంతో యాంత్రికంగానే మొదలుపెట్టి పుస్తకం తెచ్చాను. పుస్తకం వచ్చి మంచి అనుభూతిని మిగిల్చింది. చివరలో నా ఎనభై ఏళ్ళ ప్రయాణం పేరుతో రాసిన ఒక చిన్న వ్యాసం నా జీవితాన్ని క్లుప్తంగా రికార్డ్ చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. పుస్తకం మొదటి పరిచయ కార్యక్రమం కూడా నా 80వ పుట్టినరోజు వేడుకతో కలిపి కుటుంబ సభ్యుల మధ్య సాహితీ మిత్రుల మధ్య జరగడం దాదాపు ఆనందాశ్రువులు తెచ్చేంత అనుభూతినే మిగిల్చింది. ఐ యామ్ హేపీ! ఈ పుస్తకంలో మొదటి కథను డెబ్బయ్యవ దశకంలో రాశారు. దాన్ని మళ్ళీ యాభయ్ ఏళ్ళ తరువాత 2024లో తిరగ రాశారు? ఈ కాలంలో రచయితగా మీలోను, మీ దృక్పథంలోను వచ్చిన మార్పును కథ తిరగ రాసినప్పుడు కథలో చోటు చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు. దీని వలన మీరు సాధించిన అదనపు ప్రయోజనం ఏదయినా ఉన్నదా? ఈ సంపుటి ప్రచురించే క్రమంలో నా మొదటి కథ గురించి ఆలోచించినప్పుడు నేను గ్రహించినది ఏమిటంటే, ఒక అనూహ్య సంఘటన నన్ను స్పందింప చేసి ఆ కథగా ఎవాల్వ్ అయింది అని. ఆ కథను రాసినప్పటి ప్రతి ఇప్పుడు లేకపోయినా నాకు స్పష్టంగా గుర్తుండటం వలన తిరగ రాయగలిగాను. ఆ కథ ఎలా వుండి ఉంటుందో జ్ఞాపకం చేసుకుని రాసాను. ఇలా ఎందుకు రాసాను అంటే అప్పటి నా స్పందనను, సంఘర్షణను శాశ్వతం చేసుకోవడానికే. బహుశా మొదటగా రాసి జాగ్రత్త పరచని ఆ కథ ఇప్పటి కథకి దగ్గర గానే ఉంటుంది అనుకుంటున్నాను. ఎందుకంటే నా స్వభావంలో ఎలాంటి మార్పు లేదు గనుక. మీ కథలు కొన్ని ఓపెన్ ఎండెడ్‌గా ఉంటాయి. అలా ఉంచడం వలన పాఠకుడు తనకు కావలసిన ముగింపు ఏదో తాను వెతుక్కునే సౌలభ్యం ఉంటుంది. కానీ అలా ఓపెన్ ఎండెడ్‌గా వదిలేయడం రచయిత బలహీనత కాదా? తానేం చెప్పదలచుకున్నాడో అది స్పష్టంగా కథలో చెప్పాలి కదా? ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం ఉంచకపోవడం అనేది ఒక కథ ముగింపుకి రచయిత ఎన్నుకునే వ్యూహం మీద ఆధారపడి ఉంటుంది. ఓపెన్ ఎండెడ్‌గా ఉంచకుండా రచయిత ముగింపు చెప్పినా ఆ ముగింపు నచ్చకపోతే పాఠకుడు తనకు నచ్చిన ముగింపు తాను రాసుకుంటాడు. మరెందుకు అలా ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం అంటే అది రచయిత నిర్ణయం. మీరు కథ రాసే పద్ధతి? కథకి సంబంధించిన ఆలోచన అనే మొలక మనసులో పడ్డాక నెమ్మది నెమ్మదిగా ఆకులు తొడుగుతూ, రెమ్మలుగా పెరుగుతూ వస్తుంది వస్తువు. అయితే నాకున్న ఒక ప్రత్యేకమైన అలవాటు వలన, అనుకున్న కథని రాయడానికి ముందే స్నేహితులకి, ఇంట్లో సభ్యులకి కథగా చెప్తాను. ఇలా ఒక నేరేషన్ నుంచి మరొక నేరేషన్ లోకి ప్రయాణించడంలో వాక్యాలు అలవోకగా వచ్చి చేరతాయి, పాత్రలు పుడతాయి, వస్తువు చివరకు ఒక కథగా ఎవాల్వ్ అవుతుంది. అలా ఎవాల్వ్ అయిన కథని రాసి పక్కన పడేసి మరో వారం తరువాత తీరికగా చదువుకుంటాను. లోపాలు సరి చేసుకుంటాను. ఆ తరువాత ఒకరికో ఇద్దరికో చూపించి అభిప్రాయం తీసుకుని మళ్ళీ తిరగ రాస్తాను. మూడోసారి రాసే వెర్షన్ ఫైనల్ కథగా పాఠకుడి ముందుకు వస్తుంది. కథలు సరే, నవల రాసే ఉద్దేశం ఉందా? అంతకుముందు లేదు. ఇప్పుడు వుంది. యెస్! నా జీవితం, నా అనుభవాలు, నా పోరాటాలు, నా ఆనందాలు, దుఃఖాలు, వీటితో పాటుగా నా జీవితం లోని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులు, అందరినీ తలచుకుని, ఆ బంధాల మధ్య ఉన్న ఆరోహణా అవరోహణలు అన్నీ గుదిగుచ్చి ఒక నవలగా తేవచ్చేమో! కొంత వాస్తవమూ, కొంత కల్పనా కలిపి నవల రాయగలనేమో! చూడాలి. ఈ తరానికి మీరిచ్చే సలహా? ప్రత్యేకంగా ఏమీ లేదు. రాయాలనుకున్నపుడు రాయండి. రాసిన వాటి గురించి మిత్రుల తోనూ, మీ ముందుతరం రచయితలతోనూ చర్చించండి. శిల్పం ఎలా ఉన్నా కథకి చదివించే లక్షణం ముఖ్యం అని నేను నమ్మి చెపుతున్నాను. అలా కాకుండా మరోలా రాసి మెప్పించగల ప్రతిభ మీలో ఉంటే రాయండి. అంతా మీ ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. ఎంత రాసినా, ఎలా రాసినా చదవడం మాత్రం ఆపొద్దు. నిరంతర పఠనం మిమ్మల్ని పుటం పెడుతుంది.

## మోకాలి నొప్పికి సూపర్ సొల్యూషన్..! ఈ న్యాచురల్ రెమెడీస్ ట్రై చేయండి.. మ్యాజిక్ జరుగుతుంది..!



ప్రస్తుతం మోకాలి నొప్పి ఒక కామన్ ప్రాబ్లమ్ అయిపోయింది. వయసు పెరిగే కొద్దీ ఇది ఎక్కువగా కనిపించడమే కాదు.. ఇప్పుడు యువతలో కూడా వర్క్ స్ట్రెస్, కదలకుండా కూర్చునే లైఫ్ స్టైల్ వల్ల ఈ నొప్పి వస్తుంది. నడవాలన్నా, రోజువారీ పనులు చేయాలన్నా, ఇంటి పనులు చేయాలన్నా ఈ నొప్పి చాలా ఇబ్బంది పెడుతుంది. మోకాలి నొప్పిని ఫస్ట్ ఇంట్లో ఉండే కొన్ని పదార్థాలతో సహజంగానే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కొబ్బరి నూనె బాడీకి సేఫ్ అయిన న్యాచురల్ ఆయిల్. ఇది వాపు తగ్గించే గుణాలు కలిగి ఉంటుంది. కొబ్బరి నూనెతో కలిపి వాడే కొన్ని సహజ పదార్థాలు మోకాలి నొప్పిని తగ్గించడంలో పక్కా హెల్ప్ చేస్తాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### అశ్వగంధ పొడి

అశ్వగంధ పొడి బాడీకి ఎనర్జీ ఇవ్వడంలో ఫేమస్. కొద్దిగా అశ్వగంధ పొడిని కొబ్బరి నూనెలో కలిపి మోకాలిపై నెమ్మదిగా మసాజ్ చేయండి. ఇది నొప్పిని తగ్గించడమే కాదు.. కండరాలకు శక్తి ఇవ్వడంలో కూడా సపోర్ట్ చేస్తుంది.

### యూకలిప్టస్ ఆయిల్

యూకలిప్టస్ ఆయిల్ లో చల్లదనం, వాపు తగ్గించే గుణాలు ఉంటాయి. ఇవి నొప్పిని ఫాస్ట్ గా తగ్గిస్తాయి. కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్ ను కొబ్బరి నూనెతో కలిపి మోకాలిపై మర్దన చేస్తే చాలు.

### కుంకుమపువ్వు

కొబ్బరి నూనెలో కొద్దిగా కుంకుమపువ్వు కలిపి గోరువెచ్చగా చేసి మోకాలిపై రాయండి. కుంకుమపువ్వులో ఉండే సహజ గుణాలు నొప్పిని తగ్గించి ఎనర్జీని అందిస్తాయి.

### మెంతులు

మెంతులు వాపు తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. కొద్ది మెంతులను కొబ్బరి నూనెలో నానబెట్టి.. ఆ నూనెను కొద్దిగా వేడిచేసి మోకాలిపై మసాజ్ చేయండి. ఇది గట్టిపడిన కండరాలను నెమ్మదిగా రిలాక్స్ చేస్తుంది.

### నువ్వుల నూనె

నువ్వుల నూనె చర్మాన్ని తేమగా ఉంచడానికి యూజ్ అవుతుంది. కొబ్బరి నూనెతో సమానంగా నువ్వుల నూనె కలిపి మోకాలికి పూయడం వల్ల కండరాలకు విశ్రాంతి లభిస్తుంది.

### ధనియాలుజి


ధనియాలు రోగనిరోధక లక్షణాలు కలిగి ఉంటాయి. ఒక స్పూన్ ధనియాలను కొబ్బరి నూనెలో మరిగించి ఆ నూనెను వడకట్టి మోకాలికి పూయండి. ఇది మోకాలిలో ఉన్న వాపును తగ్గించడంలో సపోర్ట్ చేస్తుంది.

### కర్పూరం

పచ్చకర్పూరాన్ని కొబ్బరి నూనెలో కలిపి ఈ మిశ్రమాన్ని మోకాలిపై నెమ్మదిగా మసాజ్ చేయండి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడంలో హెల్ప్ చేస్తుంది. మోకాలి నొప్పి నెమ్మదిగా తగ్గుతుంది. ఈ సులువైన చిట్కాలు మీ రోజువారీ మోకాలి నొప్పిని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. వీటిని వరుసగా 10 నుంచి 15 రోజులు ట్రై చేసి ఫలితం చూడండి. ఒకవేళ ఆ తర్వాత కూడా నొప్పి తగ్గకపోతే.. లేదంటే ఎరుపు, వాపు లాంటివి ఉంటే డాక్టర్ ను కలవడం కంపల్సరీ.

# సామాజిక అంతరాలపై ఆక్రోశం

సమకాలీన మానవ జీవితమే ఆధునిక కవిత్వం. కాలంతో పాటు కవిత్వం కూడా పరిణామం చెందుతుంది. సమాజంలోని జాతి, లింగ, వర్గ, వర్ణ, ప్రాదేశిక నిర్మాణాత్మక అంతరాలతో పాటుగా చిన్నచూపు, వివక్ష, స్వార్థం, ధనిక, పేద వంటి గుణాత్మక లోపాలు రూపం మార్చుకుంటాయే తప్ప, పూర్తిగా అంతం కావు. వాటి తీవ్రతను తగ్గించి, రూపుమాపగలిగే శక్తి కవిత్వానికే ఉంటుంది. సాంకేతికత, నాగరికత ఎంతగా అభివృద్ధి చెందినా మానవ అనుభూతులు, ఆత్మగౌరవం, భావోద్వేగాలు, స్వార్థ చింతన ఎన్నటికీ మారవు. కవిత్వం మనిషి గాయాలకు మందు పూయడమే కాదు, సామాజిక చికిత్సకు ఔషధంగా పని చేస్తుంది. తెలుగులో నన్నయ, తిక్కన, ఎర్రనలకు కవిత్రయంగా గుర్తింపు లభించింది. తెలుగు కవిత్వంలో సంస్కృతి ఉంది కానీ, నాగరికత లేదు. సంప్రదాయం ఉంది కానీ, సమానత్వం తక్కువగా ఉంది. సౌందర్యం, అనుభూతి, టెక్నిక్, కథ, నిర్మాణం వంటివి కవిత్వ విమర్శ చర్చలో ప్రధానంగా ఉన్నాయి. తెలుగు కవిత్వంపై గుణాత్మక చర్చ జరగడం లేదు. కవిత్వం కవి అనుభూతికి మాత్రమే పరిమితం కానప్పుడు, అది తరతరాలుగా వర్తించేదిగా ఉన్నప్పుడు చర్చించాల్సింది కవిత్వ నిర్మాణం గురించి మాత్రమే కాదు, ఆ సమాజం గురించి కూడా చర్చించాలి. నేటి తెలుగు కవిత్వంలో వస్తున్న సామాజికత అరుదైన నాగరిక భావనను సొంతం చేసుకున్నది 'నాగస్వరం'. 'కాలసర్పం' కవితలో.. 'త్రివర్ణ పతాకం ఊర్ధ్వవర్ణంలో/ మనువు రాసిన వాక్యంలా/ మహా వంకర్లు పోతుందీ కాలసర్పం' అని వర్తమాన కాలతీరును కవి ప్రస్తావించారు. ఇది వలసవాద సంస్కృతీకరణకు వ్యతిరేకంగా విసిరిన నాగజాతి ఏకలవ్యుడి బాణం. మనుషులను మానవత్వం లేకుండా తయారు చేయడమూ వలసవాద సంస్కృతీకరణలో భాగమే. 'ఒక మర్డర్ ప్లీజ్' కవితలో.. 'ఆకలిగా ఉన్న నా సెల్‌ఫోన్ కెమెరా కడుపుకు/ కొంచెం చావు కూడు తినిపిస్తారా? ఎవరు చస్తే నాకేంటి?/ ముందు నా వీడియో బతకాలి' అని నేటి మనుషుల మనస్తత్వాన్ని, ఆధునికత పేరుతో మానవత్వం లేని మనుషులను కవిత్వీకరించారు. ఫ్రాంకోకు వ్యతిరేకంగా 'రండి వీధుల్లో రక్తాన్ని చూడండి' అంటారు నెరుడా. ప్రజాకవి గోరటి వెంకన్న.. 'మనిషి క్రౌర్యాన్ని తొలగించేదిగా కవిత్వం ఉండాలి' అంటారు. సైబర్ వేటగాళ్లు సామాన్యుడి అమాయకత్వానికి ఆశలనే ఉచ్చును బిగించి, వారి స్వేద ఫలాన్ని, జీవితాలను దోచేస్తున్నారు. దీనిని 'ఋణార్ణవం' కవితలో.. 'ఎవడో అపరిచితుడు/ కన్నుమూసి తెరిచేలోపు/ ఒక పచ్చని ఆశను ఎర వేసి/%ొ% సకుటుంబ సపరివారంపై/ కణకణ మండే/ నిప్పు కణికలను కుమ్మరిస్తాడు/ అసత్యాలతో పరువు బట్టలూడదీసి/ డిజిటల్ మైదానంలో/ నగ్న సందేశాలను లిఖిస్తాడు' అని వర్తమాన సాంకేతికతతో జరిగే మోసాన్ని రికార్డు చేశారు. ఇందులోనే 'నెత్తురు తాగిన కత్తినోటికి/ వెన్నపూస రాసి/ కన్నీరు నిండిన గాయంపై/ కారం చల్లే కులీన నాటకం/ ఇక చాలు ఆపండి..?' అంటారు. కోయి కోటేశ్వరరావు విమర్శకుడిగా నిర్మాణ మెలకువలు తెలిసిన వ్యక్తి కావడంతో వస్తుపరంగా 'నాగస్వరం' కవితా భవంతికి పునాది మొదలు నగిషీల వరకు అందంగా చెక్కి, ఆలోచనాత్మకంగా రాశారు. ఇది భాషగర్భితంగా, భావగర్భితంగా సాగిన సాంద్రమైన కవిత్వం. ఇందులో భావోద్వేగాలపై కంటే సామాజిక పరిశీలన, అనుభవాల వ్యక్తీకరణపై, ప్రశ్నించడంపై ఎక్కువ దృష్టిపెట్టినట్టుగా కనిపిస్తుంది. చెప్పాలనుకున్న అంశంపై ఏ మాత్రం పక్కకు జరగకుండా కవి జాగ్రత్తపడ్డారు. విమర్శకులు, పరిశోధకులకు చాలా పని కల్పించారు. కవిలో విమర్శ కోణం,




జీవితం, సాహిత్యం బలంగా పాదుకుని ఉన్నాయి. కొన్ని పదబంధాల నిర్మాణంలో మహాకవుల ప్రభావం ఉన్నా, వాటిని సొంత అభివ్యక్తికే ఉపయోగించారని కవిత్వం చదివితే స్పష్టంగా తెలుస్తుంది. ఈ కవిత్వం కొంత క్లాసిక్‌గా, ఎక్కువగా ఆధునిక అభివ్యక్తితో బలంగా ఉంటుంది. 'శిలాక్షరం' కవితలో చెప్పినట్టుగా ఈ 'నాగస్వరం' కవిత్వం.. 'వర్ణరాజ్యం ముంగిట్లో/ నిలువెత్తు గాయంలా విస్తరించిన/ రక్తక్షేత్రంలో ఇన్నాళ్లకు/ ఒక వెలుగు రేఖ తొంగిచూసింది'. కొందరి జీవితాల్లో కొంత కవిత్వం, మరికొందరి కవిత్వంలో కొంత జీవితం ఉంటుంది. కానీ, కోయి కోటేశ్వరరావు కవిత్వంలో మాత్రం అటు జీవితం, ఇటు కవిత్వం నిండుగా ఉంటుంది. బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం ప్రకారం అత్యంత సాంద్రత, వేడితో విశ్వం ఆవిర్భవించినట్టుగానే ఈ కవిలో కూడా గూడు కట్టుకున్న బాధామయ జీవిత అనుభవాల సాంద్రత, సామాజిక అంతరాల పట్ల ఆక్రోశం అగ్నిపర్వత లావాలా పెల్లుబికింది. ఆ లావాయే 'నాగస్వరం' అయ్యింది.


# క్షేత్ర పరిశోధనే చరిత్రకు మూలం!

చరిత్ర పరిశోధన కేవలం పుస్తకాలు లైబ్రరీలలో కాకుండా, క్షేత్ర పరిశోధన ద్వారానే వాస్తవాలకు దగ్గరగా ఉంటుంది. అందుకే, ఆసిఫాబాద్ అడవుల్లో ఆరున్నర కోట్ల ఏండ్ల కిందటి నత్త శిలాజాలను గుర్తించడం, కవ్వాల్ టైగర్ రిజర్వులో కొత్త రాతి యుగపు పనిముట్లు కనుగొనడం వంటి ప్రత్యేకమైన విషయాలు శ్రీనివాసన్ తన సహచర చరిత్ర పరిశోధకులైన పబ్లిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ హిస్టరీ, ఆర్కియాలజీ అండ్ హెరిటేజ్(ప్రిహ్) సభ్యులతో కలిసి వెలుగులోకి తీసుకువచ్చారు. మంజీరా తీరంలో శాతవాహన కాలపు చరిత్రను వెలికితీసే ప్రయత్నంలో, మెదక్ జిల్లాలో ఏడుపాయల నది ప్రాంతంలో ఒక టెర్రకోట (మృణ్మయ) వస్తువుపై అశోకుడి కాలపు బ్రాహ్మీ లిపిలో 'దేవానాం' అనే అక్షరాలు దొరకడం అపురూపం. ఎందుకంటే 'దేవానాం ప్రియ' అనే అశోకుడి బిరుదులో భాగమైన 'దేవానాం' అక్షరాలు తెలంగాణలో మౌర్యుల ఆనవాళ్లు సూచిస్తాయి. శ్రీనివాసన్ బృందం ఇదే ప్రాంతంలో ఇంకో రాతిగుట్టలో కనుగొన్న ఒక బౌద్ధ స్థావరం, అక్కడ బ్రాహ్మీ లిపిలోని మూడు ప్రాకృత భాష శాసనాలు, తెలంగాణ ప్రాచీనత్వాన్ని నిరూపిస్తున్నాయి. మొత్తమ్మీద తెలంగాణలో ఎనిమిది బ్రాహ్మీ లిపిలోని ప్రాకృత భాషా శాసనాలు తెలంగాణ శాసన సంపత్తిని పరిపుష్టం చేస్తున్నాయి. శ్రీనివాసన్ పరిశోధనలకు, చరిత్ర రచనలకు 'నమస్తే తెలంగాణ' ఒక వేదికను కల్పించింది. 72 వారాల పాటు ప్రతీ సోమవారం ఈ పత్రికలో 'మన చరిత్ర' శీర్షికతో సాధారణ పాఠకులకు అర్థమయ్యేలా తెలంగాణ చరిత్రను రాశారు శ్రీనివాసన్. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నుంచి మొదలైన తెలంగాణ చరిత్రపై విస్తృత పరిశోధనకు ఈ రచనలు కొనసాగింపు అంటారు ఆయన. చరిత్రకారులకు పురాతత్వ శాస్త్రంపై, ఆర్కియాలజిస్టులకు చరిత్రపై పట్టు ఉండాలంటారు శ్రీనివాసన్. తెలుగు విశ్వవిద్యాలయంలో బోధన, తెలంగాణ నేలపై పరిశోధన, ఈ రెండూ సిద్ధాంతానికీ, ఆచరణకు మధ్య ఉన్న సంబంధం లాంటిది. అందుకే శ్రీనివాసన్ విద్యార్థులు చరిత్ర పాఠాలు వినే మొదటి క్లాస్ నుంచే క్షేత్ర పరిశోధనపై మక్కువ పెంచుకుంటారు. ఇప్పటివరకు శ్రీనివాసన్ విద్యార్థులు పాతిక శాసనాలను వెలుగులోకి తెచ్చారు. చరిత్ర పరిశోధన అనేది ఒక సామూహిక ప్రయత్నం, అం దులో చరిత్రకారులు, విద్యార్థు లు, గ్రామస్థులు అందరూ నిమగ్నులైతేనే ఫలితం ఉంటుందని శ్రీనివాసన్ నమ్ముతారు. శ్రీనివాసన్‌కు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం ప్రకటించడం, తెలంగాణ చరిత్ర పరిశోధన, రచనలో ఉన్న అందరినీ గౌరవించడమే అని భావించాలి. తెలంగాణ చరిత్ర ఎంత ఘనమైనదో అంత లోతైనది, ఎంత లోతైనదో అంత విస్మృతికి గురైంది. అందుకే, చరిత్రపై జరిగే ప్రతీ పరిశోధనా అపరిష్కృతంగా ఉన్న ఒక్కో విస్మృత ఘట్టాన్ని ఆవిష్కరిస్తూ తెలంగాణ అస్మితను చాటి చెప్తూనే ఉన్నది. ఇలాంటి పరిశోధనలను గుర్తించే క్రమంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2024 ప్రతిభా పురస్కారాలలో భాగంగా చరిత్ర పరిశోధనకు డాక్టర్ ఎం.ఎ.శ్రీనివాసన్‌కు పురస్కారం ప్రకటించింది. తెలంగాణలో బౌద్ధంపై ఓయూలో పీహెచ్‌డీ చేసిన శ్రీనివాసన్ ప్రాచీన చరిత్రపై ప్రత్యేక కృషిచేస్తున్నారు. తెలంగాణ నేలపై జీవం పుట్టుక నుంచి మొదలు చారిత్రక క్రమంలో మహా జనపదాల కాలం నుంచి రాజ్యాలు, సామ్రాజ్యాలు ఏర్పడిన క్రమం ఆధారాలతో పరిశీలించే ప్రయత్నం శ్రీనివాసన్ పరిశోధనల్లో



కనిపిస్తుంది.

# వర్షాకాలం డల్ అవ్వకండి.. మీ బాడీని, మైండ్‌ని రిఫ్రెష్ చేసే 5 ఎఫెక్టివ్ టిప్స్ మీకోసం..!



వర్షాకాలంలో చాలా మందికి బద్ధకంతో పాటు నిద్రమత్తు పెరిగిపోతుంది. కొన్ని చిన్న చిన్న మార్పులతో మన బాడీని, మైండ్ ని ఫ్రెష్ గా, చురుగ్గా ఉంచుకోవచ్చు. ఈ టిప్స్ పాటిస్తే వానాకాలం కూడా ఫుల్ ఉత్సాహంగా ఉంటారు. ఈ చిట్కాలు మీకు పక్కా యూజ్ అవుతాయి. వర్షాకాలంలో చాలా మందికి సోమరితనం, నిద్రమత్తు పీడిస్తుంటాయి. అబ్బో.. బెడ్ వదిలి ఏ పనీ చేయబుద్ధే అవ్వట్లేదు అనిపిస్తుంటుంది కదా..? కానీ చిన్న చిన్న మార్పులతో మన డైలీ లైఫ్ ని కొద్దిగా చురుగ్గా మార్చుకోవచ్చు. మీ బాడీని, మైండ్ ని ఫ్రెష్ గా ఉంచేందుకు కొన్ని ఈజీ టిప్స్ ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### వెలుతురును పెంచండి

ఈ మబ్బుల వాతావరణంలో ప్రకాశం తగ్గిపోతుంది. ఇది మీ బ్రెయిన్ ను కన్ఫ్యూజ్ చేసి ఇంకా రాత్రే అనే సిగ్నల్ పంపుతుంది. దీని వల్ల నిద్రలేమికి కారణమయ్యే మెలటోనిన్ హార్మోన్ ఎక్కువగా రిలీజ్ అవుతుంది. దీనికి బదులుగా పగలు కిటికీలు తెరిచి ఇంట్లోకి ప్రకాశాన్ని రానివ్వండి. అవసరమైతే పగటిపూట కూడా రూమ్ లైట్స్ వేసుకోండి. వర్షం తగ్గిన తర్వాత బాల్కనీ లేదా ఇంటి పైకి వెళ్లి కాసేపు వెలుతురులో గడపండి. ఇది మీ శరీరంలోని బయోలాజికల్ క్లాక్ ను సెట్ చేస్తుంది.

### చిన్నపాటి వ్యాయామం

చలిలో దుప్పటిలో హాయిగా పడుకోవడం కంఫర్ట్ గా అనిపించినా.. అది మీ శరీర చురుకుదనాన్ని తగ్గిస్తుంది. వారం రోజులుగా అలసిన ఫీలింగ్ వస్తుంటే.. ఇంట్లోనే కొన్ని చిన్న వ్యాయామాలు చేసి చూడండి. మెట్లు ఎక్కడం, ఇంటి పనులు చేయడం, లైట్ స్ట్రెచింగ్, యోగా, లేదా ఫోన్ లో మాట్లాడుకుంటూ ఇంట్లో నడవడం కూడా మంచిదే. మీకు ఇష్టమైన పాటకు డాన్స్ చేయండి.. ఇది బాడీని ఉత్సాహంగా ఉంచుతుంది. రోజుకు కనీసం 20 నిమిషాలు కేటాయించండి.

### ఫుడ్స్ విషయంలో జాగ్రత్త

వర్షాకాలం అంటే సమోసా, పకోడీ అంటూ నోరు ఊరుతుంది కదా..? కానీ ఇవి జీర్ణానికి భారంగా మారతాయి. దీనికి బదులుగా సులభంగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోండి.. వేపుడు కూరగాయలు, పప్పు, సూప్ లు, పండ్లు, సలాడ్ లు వంటివి. అలాగే బాడీ డీహైడ్రేట్ అవ్వకుండా గోరువెచ్చని నీరు, అల్లం టీ, తులసి టీ వంటి తేలికపాటి డ్రింక్స్ తీసుకోవడం మంచిది. షుగర్ ఎక్కువగా ఉండే కూల్ డ్రింక్స్, డెజర్ట్స్‌ని అవాయిడ్ చేయండి.

### వాతావరణాన్ని ఫ్రెష్ గా ఉంచండి

వర్షాకాలం కిటికీలు మూసి ఉంచినప్పుడు గది లోపల గాలి ప్రవాహం తగ్గిపోతుంది. ఒక్కోసారి ఇది విసుగును పెంచుతుంది. ఎప్పటికప్పుడు కిటికీలు తెరిచి తాజా గాలిని ఇంట్లోకి రానివ్వండి. సిట్రస్, పుదీనా, రోజ్మేరీ వంటి ఎసెన్షియల్ ఆయిల్స్‌ను డిఫ్యూజర్‌లో వాడడం ద్వారా మానసిక ఉల్లాసం వస్తుంది. లేదంటే కాటన్‌పై కొన్ని చుక్కలు వేసి పీల్చినా సరిపోతుంది. అవసరమైతే చల్లటి నీటితో ముఖాన్ని, చేతులను కడుక్కోవడం వల్ల తక్షణమే రిఫ్రెష్ అవుతారు.

### నిద్ర పరిమితిని నియంత్రించండి

వర్షం పడుతుంటే ఎప్పుడైనా పడుకుని నిద్రపోవాలనిపిస్తుంది. కానీ పగటిపూట ఎక్కువగా నిద్రపోతే.. మీరు మరింత అలసటతో బాధపడతారు. రాత్రి 7 నుంచి 8 గంటల క్వాలిటీ నిద్ర తీసుకుంటే చాలు. మీకు నిద్ర వస్తుంటే 20 నుంచి 30 నిమిషాలు చిన్న నాప్ తీసుకోవచ్చు. అయితే అరగంట కంటే ఎక్కువ నిద్రపోతే.. మీరు గాఢ నిద్రలోకి వెళ్లిపోతారు. దాని వల్ల మేల్కొన్న తర్వాత మరింత బరువుగా అనిపిస్తుంది. వర్షాకాలం బద్ధకాన్ని తెచ్చినా.. మనసుకు ఆహ్లాదాన్ని కూడా ఇస్తుంది. ఈ చిన్న చిట్కాలను పాటిస్తే.. మీరు సోమరితనాన్ని వదిలించుకొని రోజంతా చురుగ్గా ఉండగలరు. ప్రకాశవంతమైన గది, సరైన ఆహారం, తేలికపాటి వ్యాయామం, స్వచ్ఛమైన వాతావరణం.. ఇవే మీ బద్ధకానికి చెక్ పెట్టే అద్భుతమైన మార్గాలు.

## బరువు తగ్గడానికి అల్పాహారంగా పోహా లేదా

# ఉప్మా తినాలా? ఏది బెస్ట్ అల్పాహారం అంటే..





రోజూ ఉదయం అల్పాహారం తప్పని సరిగా తీసుకోవాలని.. అప్పుడే శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు టిఫిన్ తినడం వలన రోజంతా చురుకుగా ఉంటారు. మెదడు చురుకుగా పనిచేస్తుంది. అయితే కొంతమంది ఉదయం తినే టిఫన్ గా ఇడ్లీ, పోహా, ఉప్మా, చపాతీ వంటి రకరకాల ఆహారన్ని తీసుకుంటారు. అయితే ఈ రోజు బరువు తగ్గడానికి బరువు తగ్గడానికి అల్పాహారంగా ఉప్మా లేదా పోహా తినాలా? అనే విషయంలో సందేహం కలుగుతుందా.. ఈ రోజు బరువు తగ్గడానికి ఏది ఉత్తమమో తెలుసుకుందాం.. మన రోజు ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభమవుతుంది. మన ఇంట్లో చాలా వరకు, ఇడ్లీ, వడ, పరాఠా, ఉప్మా, పోహా వంటి అల్పాహార వస్తువులను సాధారణంగా వడ్డిస్తారు. అయితే ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ఆరోగ్య విషయంలో శ్రద్ధ పెరిగింది. ఆరోగ్యంగా ఉండేదుకు, బరువు తగ్గడానికి చాలా మంది ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడానికి ఇష్టపడతారు. పోహా, ఉప్మా రెండూ చాలా ప్రజాదరణ పొందిన, రుచికరమైన అల్పాహార వంటకాలు. అయితే బరువు తగ్గాలని ఆలోచించే వారికి పోహా లేదా ఉప్మా ఏది ఎక్కువ ప్రయోజనకరం అని ఆలోచిస్తున్నారా.. కొందరు పోహా తేలికైనది, ఎక్కువ పోషకాహారం అని అంటారు. మరికొందరు ఉప్మా పోషక విలువలతో ఉంటుందని భావిస్తారు. అయితే రెండు అల్పాహారాలు రుచికరమైనవి. వీటిని త్వరగా తయారు చేసుకోవచ్చు. జీర్ణం కావడం సులభం. అయితే బరువు తగ్గడానికి పోహా లేదా ఉప్మా ఏది తినాలో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం..

**బరువు తగ్గడానికి పోహా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**


పోహా తినడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. పోహాలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పోహా తినడం వల్ల కడుపు నిండి ఉంటుంది. కనుక త్వరగా ఆకలిగా అనిపించదు. అనవసరంగా తినే అలవాటును నివారిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనితో పాటు పోహా శరీరానికి రోజంతా పనిచేయడానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. పోహా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగకరంగా పరిగణించబడుతుంది ఎందుకంటే దీని పదార్థాలు జీవక్రియ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీర కొవ్వును పెంచదు. వాయువులు, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే పోహాలో ఉన్న కొన్ని ముఖ్యమైన పోషకాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. తద్వారా శరీరం వ్యాధులను నిరోధించగలదు. అందువల్ల పోహా బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యానికి గొప్ప, సహజమైన ఎంపిక.

**బరువు తగ్గడానికి ఉప్మా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**


బరువు తగ్గాలనుకునే వారికి ఉప్మా కూడా గొప్ప, ఆరోగ్యకరమైన ఎంపిక. ఉప్మాలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దీంతో కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఆకలి త్వరగా కలగదు. తద్వారా అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీంతో బరువును నియంత్రణలో ఉంచుతుంది. ఉప్మా తయారీలో ఉపయోగించే సుజీ రవ్వ, వివిధ రకాల కూరగాయలు జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటాయి. సుజీ రవ్వలోని పోషక విలువ జీర్ణక్రియను సజావుగా చేయడంలో సహాయపడుతుంది. కడుపు సంబంధిత ఇబ్బందులను దూరం చేస్తుంది. అంతేకాదు కూరగాయలు ఉప్మాకు అదనపు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు తమ అల్పాహారంలో పోహా, ఉప్మా రెండింటినీ చేర్చుకోవచ్చు. రెండూ ఆరోగ్యానికి మంచివి. రెండూ కార్బోహైడ్రేట్ల మంచి వనరులు. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. దీనితో పాటు, ఉప్మా, పోహా ఫైబర్ కి మంచి వనరులు. అయితే బరువు తగ్గడానికి పోహా, ఉప్మాలో ఏది ఎంచుకోవాలని భావిస్తుంటే.. పోహా తినడం ఈ రెండింటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. నిజానికి పోహాలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది శరీర కొవ్వును నియంత్రించడంలో, బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఉప్మా కంటే పోహాలో తక్కువ కేలరీలు ఉంటాయి. కనుక ప్రోటీన్ పరంగా పోహా ఉప్మా కంటే మంచిదని చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు పోహా తినడం ప్రయోజనకరం. అయితే పోహాను అధికంగా తినడం ఆరోగ్యానికి హానికరం. అందువల్ల పోహాను ఎల్లప్పుడూ పరిమిత పరిమాణంలో తినాలి.

# ఈ పర్వత ప్రాంతాలు అద్భుతాలకు నిలయం.. కచ్చితంగా చూడాల్సిందే..











ప్రపంచవ్యాప్తంగా అనేక పర్వతాలు ఉన్నాయి. వాటిలో చాలా పర్యాటక ప్రదేశాలుగా విలసిల్లుతున్నాయి. అలాగే వీటిలో కొన్ని స్వర్గాన్ని తలపిస్తాయి. మరి అద్భుతాలకు నిలయంగా నిలిచిన కొన్ని బెస్ట్ పర్వత పర్యాటక ప్రాంతాలు ఏంటి.? వీటి గురించి ఈరోజు మనం వివరంగా తెలుసులుకుందాం రండి..

మౌంట్ రోరైమా - వెనిజులా/బ్రెజిల్/గయానా: ఇది మేఘం నుండి బయటకు వచ్చే టేబుల్ ల్యాండ్ పర్వతం. ప్రతి వైపు కొండలు ఉండటంతో పాటు ఇది మరొక గ్రహంలా కనిపిస్తుంది. ఇది ప్రపంచ ముగింపు లాంటిది.

మచ్చల పర్వతం - అర్జెంటీనా: దీనిని రెయిన్బో పర్వతం అని కూడా పిలుస్తారు. ఈ భౌగోళిక లక్షణం ఎర్రటి ఆకుపచ్చ, పసుపు, ఊదా రంగులతో కూడిన సహజ పాలెట్‌ను ఏర్పరచడానికి పేర్చబడిన ఖనిజాలతో కూడి ఉంటుంది.

టేబుల్ మౌంటైన్ - దక్షిణాఫ్రికా: ఈ పర్వతం కేప్ టౌన్‌ను చూస్తూ ఉంటుంది. దీనిని పనోరమా ద్వారా చూడవచ్చు. ఇది హైకింగ్‌లో విభిన్నమైన అనుభవాన్ని అందిస్తుంది. దీని పీఠభూమి సాధారణంగా మేఘాలతో కప్పబడి ఉంటుంది. అది దానిని మరింత గంభీరంగా చేస్తుంది.

మౌంట్ బాటూర్ - ఇండోనేషియా: సందర్శకులు రాత్రుల్లో పర్వత శిఖరంపై సూర్యోదయాన్ని ఆస్వాదించడానికి హైకింగ్‌కు తీసుకెళ్లబడే ఒక నిశ్చల అగ్నిపర్వతం. క్రింద ఉప్పొంగుతున్న లావా సరస్సు ఇప్పటికే మరపురాని అనుభవాన్ని మరింత నాటకీయంగా చేస్తుంది.


చాక్లెట్ కొండలు - ఫిలిప్పీన్స్: ఇది పర్వతాల శ్రేణి కాదు, బోహెూల్‌ను కప్పి ఉంచే వేలాది కోన్ ఆకారపు కొండలు. పొడి సీజన్లలో అవి గోధుమ రంగులోకి మారుతాయి. ఇవి కంటికి పెద్ద చాక్లెట్ ముద్దులుగా కనిపిస్తాయి.

# కార్బన్ డయాక్సైడ్ నుంచి కృత్రిమ చక్కెర!



కొత్త పద్ధతి కనుగొన్న చైనా పరిశోధకులు బీజింగ్, జూలై 13: చెరుకు పండించి.. దాని నుంచి చక్కెరను ఉత్పత్తి చేయాలంటే, పెద్ద ఎత్తున భూమి, నీటి వనరులు అవసరం. దీనికి ప్రత్యామ్నాయంగా 'కార్బన్ డయాక్సైడ్'ను చక్కెరగా (సుక్రోజ్) మార్చే సరికొత్త పద్ధతిని చైనా సైంటిస్టులు అభివృద్ధి చేశారు. 'జర్నల్ సైన్స్' కథనం ప్రకారం, తొలుత కార్బన్ డయాక్సైడ్‌ను హైడ్రోజీకరణ చేయటం ద్వారా 'మిథనాల్'ను తయారుచేస్తారు. అటు తర్వాత 'బయోట్రాన్స్‌ఫార్మేషన్' వ్యవస్థలో ఎంజైమ్స్ మిథనాల్ నుంచి కృత్రిమ చక్కెరను విజయవంతంగా తయారుచేసినట్టు 'టియాన్‌జిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ' ప్రకటించింది. సుక్రోజ్ మాత్రమే కాదు..ఫ్రక్టోజ్, పిండిపదార్థాలను కూడా కృత్రిమంగా ఉత్పత్తి చేయవచ్చునని వారి పరిశోధన పత్రం పేర్కొన్నది. 'కార్బన్ డయాక్సైడ్‌ను ఆహారం, రసాయనాలుగా కృత్రిమంగా మార్చటమన్నది.. పర్యావరణం, జనాభా సంబంధిత సవాళ్ల పరిష్కారానికి చక్కటి వ్యూహం' అని 'జర్నల్ సైన్స్' బులెటిన్ తెలిపింది.

# తెలంగాణ స్థితికి ప్రతీక కాకతీయ పత్రిక



భారత స్వాతంత్ర్య పోరాటం సాగుతున్న రోజుల్లో తెలంగాణలో పత్రికలు నిర్వహించిన పాత్ర అనుపమానమైనది. 'అక్షరరూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న కాళోజీ మాట పత్రికలు, ప్రజాస్వామ్య మనుగడకు ఆధారమవుతున్నది. తొలి తరంలో బ్రిటిష్ ప్రభుత్వం, ఆ తర్వాత నిజాం సర్కార్ల వల్ల పత్రిక నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొవాల్సి వచ్చింది. స్వేచ్ఛ, స్వాభిమానాలను కోల్పోకుండా కత్తి మీద సాములా పత్రికా నిర్వహణ చేస్తూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం, మరోవైపు నిజాం పాలనను అంతమొందించడంలో పత్రికలు కీలకభూమిక పోషించాయి. అదేవిధంగా సామాజిక జీవనంలో విలువలను ప్రతిష్ఠించడంలోనూ, సమాజ గమనాన్ని నిర్దేశించడంలోనూ కృషి చేసిన పత్రికా ప్రముఖులెందరో ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణలోని పత్రికలు, పాత్రికేయుల అవిరళ కృషి చిరస్మరణీయమైనది. తెలంగాణ చరిత్ర, సాహిత్య, సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో వరంగల్ ప్రధాన పాత్ర నిర్వహించింది. కాకతీయుల పౌరుష ప్రాభవాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన రాజధాని నగరమిది. వరంగల్ జిల్లా పత్రికారంగ చరిత్ర సింగిడిని తలపిస్తుంది. అన్ని తత్త్వాలను, అన్ని ఇజాలను, ఎన్నో నిజాలను తనదైన శైలిలో ప్రజలకు అందించి, చైతన్యాన్ని రగిలించిన ఘనత వరంగల్ జిల్లా పత్రికారంగానిది. వరంగల్ జిల్లా పత్రికారంగానికి ప్రథములు 'తెనుగు' పత్రికను వెలువరించిన ఒద్దిరాజు సోదరులు. వీరిని ఆదర్శంగా తీసుకొని వరంగల్ జిల్లాలో దాదాపు 175 పత్రికలు వెలువడటం గర్వకారణం. అలాంటి పత్రికల్లో 'కాకతీయ' వార పత్రిక చేసిన కృషి అజరామరమైనది. పాములపర్తి సదాశివరావు, పీవీ నరసింహారావుల ఆధ్వర్యంలో 1948, సర్వధారి నామ సంవత్సరం దీపావళి రోజున జాతీయ వార పత్రికగా 'కాకతీయ' వెలువడింది. ఈ పత్రికకు సదాశివరావు సంపాదకులుగా వ్యవహరించగా, వరంగల్‌లోని కాకతీయ ప్రెస్‌లో ముద్రించేవారు. ఇది రాజకీయ నేపథ్యంతో వెలువడిన పత్రిక. 1949, జూలై 17 నాటి సంచిక ముఖచిత్రంపై 'ప్రేమించండి ఒకరికొకరు సాయపడండి' అనే సూక్తి కనిపిస్తుంది. బహుశా ఇది వీరి ధ్యేయ వాక్యమై ఉండవచ్చు. పత్రిక వెల 20 పైసలు. ఈ పత్రికలో రాజకీయ, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య అంశాలతో పాటు వ్యంగ్యాత్మకమైన కార్టూన్లు కూడా కనిపిస్తాయి. అక్కడక్కడ ప్రకటనలు ప్రకటితమయ్యేవి. ప్రజా సమస్యలకు అద్దం పడుతూ పత్రికారంగ చరిత్రలో ఒక గొప్ప రాజకీయ వారపత్రికగా నిలిచిపోయింది 'కాకతీయ'. 1949 నాటిది అయినప్పటికీ, నేటి ప్రముఖ పత్రికలకు దీటైన రీతిలో నాడే వెలువరించడం నిర్వాహకుల కృషికి తార్కాణం. ఇది 1955 వరకు వెలువడింది. చలసాని ప్రసాదరావు, పి.ఎన్.స్వామి, జగదీశ్వర్‌రావు, పెండెం శ్రీనివాసరావు ఇందులో పనిచేశారు. 1949, అక్టోబర్ 21 నాటి సంచికలో 'మనవి- నివేదన' శీర్షికన వెలువడిన సంపాదకీయంలో ఈ పత్రిక ఉద్దేశం, లక్ష్యం సుస్పష్టమయ్యాయి. 'అక్షరాస్యతకు మొహం వాచి దారిద్ర్య, అజ్ఞానాలతో అలమటించి కుమిలి కుమిలి తుదకు అశేష త్యాగాలతో దాస్యశృంఖలాలను పటాపంచలు చేసి ప్రజాతంత్ర చైతన్యంతో ఇప్పుడిప్పుడే ప్రజ్వలిస్తున్న తెలంగాణ, ఈ నూతన స్వాతంత్ర్య వాటిక హైదరాబాదు, ఒక్క సంవత్సరంగా అవిరామంగా కృషి చేస్తూ, ఇంకా స్వరాజ్యాన్ని చేపట్టలేక వినూతనాశారేఖలతో భవిష్యత్తును చిత్రితం చేసుకుంటున్న మా అభిమాన సోదర పౌరకోటి. ఈ పరిసరాల్లో మేము కాకతీయ పత్రిక ద్వారా హృదయ పూర్వకం గా చేస్తున్న కించిత్సేవ వల్ల లేశమైన ప్రజాప్రయోజ నం సాధన అవ్వగలిగిందంటే మా ఉద్యమం ఫలించినట్లు భావించి మేమెంతో ఆనందిస్తాము'. ఈ విధంగా కాకతీయ పత్రిక తన ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని నిర్భయంగా, నిజాయితీతో ప్రకటించిన తీరు ఆ పత్రి క పురోగమనానికి మరింత దోహదపడినట్టు తెలుస్తున్నది. ఈ సంపాదకీయం నాటి తెలంగాణ సామాజిక స్థితిని గోచరింపజేస్తుంది. ఈ పత్రిక నడిచినంత కాలం సమకాలీన సమాజానికి సమాచార సేవ చేసింది. చైతన్యపూరితమైన ఆలోచనలను ప్రేరేపించింది. ఎంతో మంది జర్నలిస్టులను తయారు చేసింది. నిజాం వ్యతిరేకోద్యమ సందర్భంలో పోలీసు చర్య తర్వాత మిలిటరీ అధికారి సంజప్ప ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని పాకాలలో 24 మంది గిరిజనులను కాల్చి వారిని మిలిటరీ ట్రక్కుకు కట్టి ఊరేగించారు. ఆ వార్తను కాకతీయ విలేకరి పి.ఎన్.స్వామి పత్రికకు పంపించగా, అది ప్రచురితమై నిజాం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. ఆ వార్తను ప్రచురించినందుకు 1948లో పాములపర్తివారికి అప్పటి కలెక్టర్ పళనియప్పన్ నుంచి కబురు అందింది. సమయ పాలనకు ప్రాధాన్యాన్ని ఇచ్చే సదాశివరావు నిర్భయంగా టాంగాలో వెళ్లి 15 నిమిషాలు వేచి చూసినా కలెక్టర్ కార్యాలయానికి రాకపోవడంతో వెనక్కితిరిగి వచ్చేశారు. ఇది వారి ఆత్మ గౌరవానికి ప్రతీక. ఈ విషయం తెలిసిన పళనియప్పన్.. డిప్యూటీ కలెక్టర్‌ను (దువ్వం తాలూకుదారు) పంపించి సదాశివ రావును మళ్లీ పిలిపించారు. ఆ వార్తను ఖండించారు. మార్క్సిస్టు మేధావి అయిన సదాశివరావు మొదట ముద్రించిన వార్తతోపాటు ఖండనను కలిపి మరోమారు ముద్రించారు. ఈ విధంగా కాకతీయ పత్రిక నిజాల్ని నిర్భయంగా జన సామాన్యానికి చేరవేయడంలో నిర్వహించిన పాత్ర పత్రికారంగానికి మార్గదర్శకమైనది. కార్టూనిస్టు మల్లారెడ్డి వేసిన చిత్రాలు ఈ పత్రికకు మరింత వన్నె తెచ్చాయి. 1949, ఆగస్టు 15 నాటి సంచికలో 'విజయ' కలం పేరుతో పీవీ రాసిన 'గొల్లరామవ్వ' కథ ప్రచురితమైంది. నాటి (1947- 48) తెలంగాణ ప్రాంత గ్రామీణ స్థితికి ప్రతిరూపంగా వెలువడిన కథ ఇది. ఈ కథలో రజాకార్లతో జరిగిన సాయుధ పోరాటంలో అజ్ఞాతంలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడిని గొల్ల రామవ్వ తన మరిదిగా చెప్పి రక్షణ కల్పించడం కథా వస్తువు. కథా ప్రక్రియకు ఉండాల్సిన మౌలిక లక్షణాల న్నీ ఈ కథలో ఉన్నాయి. కథకు అవసరమైన సంక్షిప్తత, సంభాషణల్లో ఔచిత్యం, అద్భుత రీతిలో ఉండాల్సిన ముగింపు ఇందులో ఉన్నాయి. తెలుగు కథా సాహిత్యంలో మణిపూస వంటి కథ 'గొల్లరామవ్వ'. ఆధునిక తెలంగాణ చరిత్రలో 1946- 48 కల్లోల కాలం నాటి రోజులను సమీక్షించుకునేందుకు తెలంగాణ యాసలో రాసిన 'గొల్లరామవ్వ' వంటి కథలను ప్రచురించిన ఘనత కాకతీయ పత్రిక ఖాతాలో చేరింది. రాఘవరెడ్డి, అల్లా దుర్గయ్య, బి.రామరాజు, కాళోజీ, సినారె, సురమౌళి, కోవెల సుప్రసన్న, ధూపాటి సంపత్ కుమారాచార్య, వానమామలై వరదాచార్య, దాశరథి కృష్ణమాచార్య, దాశరథి రంగాచార్య, విద్వాన్ విశ్వం, పొట్లపల్లి రామారావు, ధూపాటి వెంకటరమణ కవులు, విశ్వనాథ సత్యనారాయణ వంటి ప్రముఖులు రాసిన కవితలు, కథలు, వ్యాసాలు కాకతీయ పత్రికలో ప్రచురితమయ్యాయి. దాశరథి కృష్ణమాచార్య రాసిన 'నా తెలంగాణ కోటి రతనాల వీణ', 'మా నిజాం రాజు జన్మజన్మల బూజు' అనే కవితలను మొదట కాకతీయ పత్రికలోనే ప్రచురించారు. యువకులను ప్రోత్సహించి వారిలోని సృజనకు పట్టం కట్టింది ఈ పత్రిక. అంతేకాకుండా వారిని దేశం గర్వించదగిన ప్రముఖ కవులుగా, రచయితలుగా తీర్చిదిద్దిన గొప్ప పత్రిక 'కాకతీయ'. ఈ పత్రిక సాహిత్యానికి సముచిత స్థానం కల్పించి కవితల పోటీని నిర్వహించేది. సాహిత్యం కోసం ప్రత్యేక పేజీని కేటాయించేవారు. తద్వారా సాహితీ విలువలు కలిగిన పత్రికగా పాఠకలోకాన్ని అలరించింది. పాములపర్తి సదాశివరావు, పీవీ నరసింహారావులు జయ, విజయ, రాజహంస, భట్టాచార్య, రాజా వంటి మారుపేర్లతో పాఠకాదరణకు యోగ్యమైన రీతిలో కథలు, వ్యాసాలు మొదలైనవి రాసేవారు.

## ఆయన పగలు చాలా అందంగా మాట్లాడతారు..

# రాత్రైతే.. పుతిన్‌పై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు





Donald Trump | sAcÍ« (Russia) అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ( Vladimir Putin)పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ణశీఅఖ్రీస ఎతీబఎజూ%) తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆయన పగలు చాలా అందంగా మాట్లాడతారని.. కానీ, రాత్రైతే ప్రజలపై బాంబులతో విరుచుకుపడతారని వ్యాఖ్యానించారు. పుతిన్ దుర్మార్గపు ప్రవర్తన తమకు నచ్చట్లేదని ట్రంప్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా ఖండించడంతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మాస్కోపై కొత్త ఆంక్షలు విధించే యోచన చేస్తున్నట్లు ట్రంప్ సూచన ప్రాయంగా తెలియజేశారు. 'రష్యాపై కొత్తగా, కఠినమైన ఆంక్షలు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. సోమవారం (అమెరికా సమయం ప్రకారం) దీనిపై స్పష్టత ఇవ్వగలము' అని ట్రంప్ పేర్కొన్నారు. మాస్కోపై ఆంక్షలకు సంబంధించిన ఓ బిల్లును యూఎస్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రష్యాకు సాయం చేసే దేశాలపై 500శాతం టారిఫ్‌లు విధించేలా ఈ బిల్లును రూపొందించినట్లు సమాచారం.

